అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 21 డిసెంబర్ 2024 పేజీలు : 04

గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ విషయంలో కూడా పార్టీలు చూశారు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

- ప్రజల ఆరోగ్యానికి రాజకీయాలకు ఏంటి సంబంధం.. పరిటాల సునీత
- అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాలకతీతంగా నిధులు ఇస్తున్నారు
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

గత ప్రభుత్వంలో సీఎం సహాయ నిధి ద్వారా సాయం అందించాలన్నాం రాజకీయాలు చూశారని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రాప్తాడు నియోజక వర్గానికి చెందిన పలువురు వివిధ అనారోగ్య కారణాలతో వైద్యం కోసం వెళ్లి సమయంలో ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన

మిగతా 3 లో...

ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, జెసి అభిషేక్‌కుమార్ దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:

ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే ప్రజా వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోనే పలు రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలతో, మరియు తాహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ విజయ సారథి, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రతి అంశానికి రికార్డు కలిగి ఉండాలని ఆదేశించారు, త్వరలో జరిగే రాష్ట్రస్థాయి సమావేశాలలో సంబంధిత ఆర్డీవోలు పాల్గొంటారని ఆయా సమావేశాల్లో మీ మీ డివిజన్ కి సంబంధించిన పలు అంశాలపై మీకు అవగాహన కలిగి ఉండాలని, నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం వచ్చిన వినతులు పరిష్కరించిన లబ్ధిదారులు వివరాలు సమగ్ర నివేదికలో ఉండాలని. అలాగే సీఎం ఓ కార్యాలయం నుంచి వచ్చిన వినితలు తిరస్కరించడానికి గల కారణాల తెలుపుతూ నివేదికలు సంబంధిత అధికారుల దగ్గర ఉండాలని ఆదేశించారు. పలు రెవెన్యూ అంశాలకు సంబంధించిన కంటెంట్ కేసు జిల్లాలో 32 ఉన్నాయి. ఆయా డివిజన్ల ఆర్డీవోలు హైకోర్టులో కౌంటర్ ఫైల్ దాఖలు చేశారాలే దాచూసుకోవాలని ఆదేశించారు.ఫ్రీహోల్డ్ వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తిచేయాలని ఖిదీవీలను ఆదేశించారు. అందరూ తాహశీల్దార్లు రెండవ 22బ్ పెండింగ్ జాబితా రేపటి లోపు పూర్తి చేయాలి ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని పెనుగొండ ఆర్డీఓకు సూచించారు. ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయడానికి అన్ని తహశీల్దార్లతో సమన్వయం చేసుకోండి. జాతీయ ఎస్సీ, ఎస్టీ, కమిషన్ మిషన్ వచ్చిన వినుతులు, రాష్ట్ర ఎస్సీ కమిషన్, రాష్ట్ర ఎస్టీ కమిషన్, వచ్చిన వినతులు త్వరితగతిన పరిష్కరించాలని, అలాగే లోకాయుక్త కేసులు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణపై సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారులు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. వివిధ క్లెయిమ్స్ 4633 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 3904 పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఫారం6,7,8 సంబంధిత బిఎల్వోలు సమగ్ర విచారణ జరిపి తప్పులు లేని ఓటర్ల జాబితా సవరణకు నివేదికలు సిద్ధం చేయాలని అందుకు మీ పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్లో అన్ని సెక్షన్ల సూపర్డెంట్‌లు తదితరులు పాల్గొన్నారు

ఆదర్శ మున్సిపాలిటీకి గోల్డ్‌మెడల్ అవార్డు

- అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

అవార్డును అందుకుంటున్న మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

అన్నింటిలో ముందుండి ఆదర్శ మున్సిపాలిటీగా పేరు పొందిన తాడిపత్రి మున్సిపాలిటీకి గోల్డ్ మెడల్ అవార్డు దక్కింది. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ఎనర్జీ కన్వెన్షన్ అవార్డుల్లో తాడిపత్రి మున్సిపాలిటీ గోల్డ్ మెడల్ అవార్డును దక్కించుకుంది. శుక్రవారం విజయవాడలోని తాజ్ వివంత హోటల్‌లో జరిగిన సమావేశంలో ఎనర్జీ చీఫ్ సెక్రటరీ విజయ్‌ఆనంద్, ఏపి జెన్‌కో ఎండి చక్రధర్‌బాబు, ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండి పాతశెట్టి, రాష్ట్ర ఎనర్జీ కన్వెన్షన్ మిషన్ సిఇఒ బిఎవిపి కుమార్‌రెడ్డి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అవార్డును తాడిపత్రి మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ అందుకున్నారు. వీధిదీపాలు, నీటి సరఫరా, మోటర్ల ఉపయోగంలో విద్యుత్ ఆదా చేసినందుకు ఈ గోల్డ్‌మెడల్ అవార్డు దక్కింది. ఈ అవార్డు పొందినందుకు మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందికి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలియచేశారు. అవార్డు రావడానికి సహకరించిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు ఈ అవార్డు మరింత ఉత్తేజాన్ని నింపిందన్నారు. మరింత కష్టపడి తాడిపత్రి మున్సిపాలిటీని దేశవ్యాప్తంగా ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని జె.సి పిలుపునిచ్చారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

- పాట పాడి ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పి

జిల్లాపోలీస్ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యాలు

పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 20, ప్రభాతవార్త

పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్ మీట్ కార్యక్రమం ముగింపు సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా పాటలు, నృత్యాలు, పౌరాణికం, భరతనాట్యం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. వీటితోపాటు ఆర్కెస్ట్రా ఏర్పాటు చేయగా ఇందులో ఉత్తేజపరిచే పాటలు, డాన్సులు హోరెత్తించాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి వి.రత్న, అడిషనల్ ఎస్పి ఆర్లశ్రీనివాసులు స్వయంగా మంచి పాటలతో గళం విప్పడంతో పోలీసు కుటుంబాల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో పోలీస్ కుటుంబాలకు చెందిన పలువురు అధికారులు డాన్సులు పాటలు పాడగా అందుకు పోలీస్ కార్యాల ఆవరణమంతా ఒక్కసారిగా హర్షధనాలతో పోరెత్తించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ కే.శైలజ, జిల్లా ఎస్పి వి.రత్నల చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

అదేవిధంగా సత్యనారాయణ తబలా వాయిద్యంతో అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జ్ శైలజ, జిల్లా ఎస్పి వి.రత్న, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డీఎస్పీలు శ్రీనివాసులు,విజయకుమార్, వెంకటేశ్వర్లు కేవీ మహేష్, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు ఎస్సైలు ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ కుటుంబాలు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

తూనికలు, కొలతల్లో మోసాలకు అడ్డుకట్ట వేసేదెవరు..?!

- తూతూమంత్రంగా తనిఖీలతో సరిపెట్టుకుంటున్న తూనికలు కొలతలశాఖ అధికారులు - పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిలువు దోపిడికి గురవుతున్న రైతులు, వినియోగదారులు - తోపుడు బండ్లు మోదలు బడా వ్యాపార సముదాయాల్లోనూ కొనసాగుతున్న దోపిడి - ఇదేమని ప్రశ్నిస్తే వ్యాపారులు ఎదురుదాడి చేస్తున్నారని వాపోతున్న వినియోగదారులు - తూకాల్లో మోసాలకు అద్దం పడుతున్న ఎలక్ట్రానిక్ కాటా యంత్రంలో పట్టుబడిన చిప్



ఎలక్ట్రానిక్ కాటా యంత్రం, చాబాల గ్రామంలో రైతులు పట్టుకున్న ఎలక్ట్రానిక్ కాటా యంత్రంలో రిమోట్‌తో నడిచే చిప్‌ను వెలికితీస్తున్న దృశ్యం, కాటా యంత్రంలోని చిప్ అమర్చిన దృశ్యం

ఉరవకొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త

తూనికలు, కొలతల్లో మోసాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. రోడ్ల పక్కన తోపుడు బండ్లు మోదలు బడా వ్యాపార సముదాయాల్లోనూ దోపిడి కొనసాగుతోంది. నిజాయితీగా వ్యాపారం చేసే వారి సంఖ్య రోజు రోజుకూ గణనీయంగా తగ్గిపోతోంది. కొందరు వ్యాపారులు రైతులు, వినియోగదారుల అమాయకత్వాన్ని అడ్డుపెట్టుకొని యధేచ్ఛగా దోపిడిను కొనసాగిస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ఎదురుదాడి చేసి మావద్ద ఇలాగే ఉంటుంది మీకు ఇష్టముంటే క్రయ విక్రయాలు జరుపుకోవాలని నిసిగ్గుగా చెబుతున్నారని రైతులు, వినియోగదారులు వాపోతున్నారు. ఇంత జరుగుతుంటే తూనికలు కొలతలశాఖ మాత్రం తూతూమంత్రంగా తనిఖీలతో సరిపెట్టుకొంటుండటం విమర్శలు తావిస్తోంది. ఉరవకొండ ప్రాంతంలో తూనికలు, కొలతల్లో కొనసాగుతున్న ఘరానా మోసానికి వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో గురువారం వెలుగుచూసిన కందుల కొనగోలులో వ్యవహారం అద్దం పడుతోంది. వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ ప్రాంతంలో కేజీ అంటే 1,000 గ్రాములు కాదు 800 గ్రాములే అన్నది సుస్పష్టం. రోడ్డు ప్రక్కన తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు, పూలు, ఇతరత్రా వస్తువుల విక్రయాలు మోదలు, నిత్యవసరాల దుకాణాలు, వ్యాపార సంస్థల్లోనూ ప్రధానంగా తూకాల్లో మోసాలు కొనసాగుతూనే ఉన్నాయి. పాత తక్కెడలు మోదలు ఆధునిక ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు, కాటాల వినియోగం వరకు తూకాల్లో మోసం కొనసాగుతోంది. తూకం సరిగ్గా ఇవ్వమని అడిగితే మా దగ్గర ఇలాగే ఉంటుంది మీకిష్టముంటే కొనగోలు చేయండి లేదంటే వెళ్లిపోండంటూ కొందరు ఎదురు తిరిగి దురుసుగా వ్యవహరిస్తుంటారని వినియోగదారులు వాపోతున్నారు. అధికారులకు పిర్యాదు చేస్తామన్న భయం కూడా ఎవరిలోనూ కనబడదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్, రబీ పంట కాలాల్లో సాగైన పంటలు చేతికందే సీజన్లలో పట్టణ, గ్రామాలకు వచ్చే వ్యాపారులకే రైతులు ప్రధానంగా వేరుశెనగ, పప్పుశెనగ, మొక్కజొన్న, కందులు, ధాన్యం ఇతరత్రా పంటలను విక్రయించడం ఇటీవలి కాలంలో అధికమైంది. దీంతో వ్యాపారులు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దళారులను అడ్డుపెట్టుకొని తూకాల్లో భారీ మోసాలు చేస్తూ రైతుల ఆరుగాలం శ్రమను దోపిడి చేస్తున్నారు. ఎలక్ట్రానిక్ కాటా యంత్రాల్లో చిప్‌లను ఏర్పాటు చేసుకొని రిమోట్‌తో క్వింటాల్‌కు 15 నుంచి 20 కేజీలు దోపిడి చేస్తుండటం అందరికీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో కందుల కొనగోలులో రైతుల నిఘాతో ఘరానా మోసం బట్టబయలైంది. ఇంత జరుగుతుంటే తూనికలు, కొలతలశాఖ ఏం చేస్తోందన్న ప్రశ్న తలెత్తుతోంది. తూకాలు, కొలతల్లో మోసాలు జరుగుతున్నాయని తెలిసినా మోసాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా సర్దుకొని పోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తూకాలు, కొలతల్లో మోసాలపై పత్రికల్లో కథనాలు వచ్చినపుడు మాత్రమే తనిఖీల పేరుతో హంగామా చేయడం వినియోగదారుల అవగాహన కార్యక్రమాలు పెట్టడం, ఒకరిద్దరు అక్రమ వ్యాపారుల నుండి అపరాధ రుసుం వసూళు చేసుకోవడం మినహా మోసాలను అడ్డుకట్ట వేయడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. జిల్లా అధికారులైన ఈ మోసాలను అడ్డుకట్ట వేయడానికి ప్రత్యేక చొరవ చూపుతారో లేదో వేచి చూడాల్సి ఉంది.

02ATP27_02ATP27.qxd 20-12-2024 PM 10:30 Page 1

పలు ప్రాంతాల్లో నేడు పవర్ కట్

హిందూపురం టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త

పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖడి డి1, డి2 సెక్షన్ల ఏ,ఈ,ఈలు తెలిపారు 11 కేవి లైన్ మరమ్మతుల కారణంగా పట్టణంలోని డి,బి కాలని, డి,ఆర్ కాలని, శ్రీకంటపురం, నాణెప్ప నగర్, మోడల్ కాలని, పరిసర ప్రాంతాలతో పాటు బాలాజీ నగర్, దక్రోడ్, సదాశివ నగర్, అహ్మద్నగర్, సత్య సాయి నగర్, వెంకటేశ్వర నగర్, విజయనగర్ కాలనీ, భాగ్యనగర్, ముదిరెడ్డిపల్లి, అరవింద నగర్, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈలు తెలిపారు వినియోగదారులు సహకరించాలని వారు కోరారు

అంబేద్కర్‌ను అవమానిస్తే సహించం : జేఏసి నేతలు

కంబదూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త

అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న జేఏసి నేతలు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానిస్తే సహించేది లేదని ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం కందూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ, ఎస్టీ జేఏసి మండల ఉపాధ్యక్షుడు గోపాల్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అంబేద్కర్‌ను అవహేళన చయేసిన హోం మంత్రి అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాతపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసి మండల ప్రధాన కార్యదర్శి నరసింహులు, ప్రతాప్, బాలు, గురుమూర్తి, వెంకటేషులు, రవి, రామాంజినేయులు, అభి, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం డిసెంబర్ 20 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న కన్వీనర్ శ్రీరాములు

మండలంలోని పడమటి కోడిపల్లి గ్రామం నందు శుక్రవారం ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సర్పంచ్ మమత అధ్యక్షతన నిర్వహిస్తున్నటువంటి రెవెన్యూ సదస్సుల కార్యక్రమంజరిగింది. భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు అన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అధికారులు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని తాసిల్దార్ సమితికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుమతి. ఎంపీడీవో నందకిషోర్, అర్ ఐ నాగిరెడ్డి, వీఆర్వోలు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు ఆహార పొట్లాలు పంపిణి

రాయదుర్గం టౌన్ డిశంబర్ 20 ప్రభాతవార్త

పేదలకు దుప్పట్లు ఆహార పట్లాలు అందిస్తున్న నాగయ్య

పట్టణంలో చలి తీవ్రత ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో అంజనాద్రి హోండా షోరూం రాయదుర్గం బండి యసశ్వి వారి సహకారంతో ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ రాయదుర్గం నాగయ్య బళ్లారి మారేష్, బార్థిక వన్నూరు స్వామి, బి.సురేష్ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోనే గత నాలుగు రోజులనుండి చలికి ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి శుక్రవారం దుప్పట్లు మరియు ఆహారం పొట్లాలు అందించి మానవత్వం చాటుకున్నారు. ఆకలి బంధం స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో చలి తీవ్రత ఎక్కువ కావడంతో ఎంతోమంది అభాగ్యులు, అనాధలు, చలి తీవ్రతకు ఇబ్బందిపడుతున్నారనే కారణంతో చలికి వణికిపోతున్న అభాగ్యులను గుర్తించి వారికి దుప్పట్లు మరియు ఆహార పొట్లాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం సేవా భారత్ ట్రస్ట్ అధ్యక్షులు జి గంగాధర్, శ్రీరామ్ ఫౌండేషన్ రాయదుర్గం అనూష, అంజి తదితరులు పాల్గొని విజయవంతం చేసారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చిన అంజనాద్రి హోండా బండి యసశ్వి గారికి సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన అడిషినల్ డియంహెచ్‌ఓ సుజాత

బ్రహ్మసముద్రం డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడిషనల్ డీయం హెచ్ వో డాక్టర్ సుజాత తనిఖీ నిర్వహించారు.అనంతరం సుజాత ఆధ్వర్యంలో బ్రహ్మ సముద్రం వైద్య సిబ్బంది అందరికీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన మారుమూల మండలం లోని గ్రామీణ స్థాయిలో ఉన్న ప్రజలకు వైద్య పరంగా సేవలు సక్రమంగా అందించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య సమస్యలపై సంబంధిత శాఖల సహకారంతో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం స్టాటిస్టికల్ అధికారి మొహమ్మద్ రఫీ స్థానిక పీహెచ్ సీ వైద్య సిబ్బంది యొక్క ఆర్సీహెచ్, హెచ్ఎంఐఎస్ కార్యక్రమాల రికార్డులు ఏ విధంగా ఉన్నాయో తనిఖీ చేసి, గణాంకాలు తక్కువ ఉన్న వారికి ఎలా చేయాలో సిబ్బందికి వివరించారు. ప్రత్యేకంగా మాతా శిశు సంరక్షణ గురించి శిక్షణా తరగతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ వైద్యాధికారులు డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ అఫ్తాబ్, సూపర్ వైజర్లు మేరీ, రామలక్ష్మి, ఎంయల్ హెచ్ పీ లు, ఏయన్ఏంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఫోటో రై టఫ్.రికార్డులు తనికి నిర్వహిస్తున్న అడ్డిషినల్ డి యం హెచ్ ఓ సుజాత

వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చరాదు

గుత్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గిరిజనులు దుర్భర దారిద్ర్యం అనుభవిస్తున్నారని ఈ పరిస్థితుల్లో వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలని హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని బసినేపల్లి గ్రామంలో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. వాల్మీకులు ఇప్పటికే సామాజిక, ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని ప్రస్తుతం గిరిజనులు ఉపాధి లేక దారిద్ర్యం అనుభవిస్తున్నారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాజు, రమేష్, భాస్కర్, గోపాల్, అశోక్, రామాంజి, బాలాజీనాయక్, చంటినాయక్, చంద్రశేఖర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - వైద్యాధికారి రవిపాల్

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త)

రోగులతో మాట్లాడుతున్న వైద్యాధికారి రవిపాల్

పట్టణంలో ని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే వైద్యుల పై తగు చర్యలు చేపడతామని అనంతపురం జిల్లా వైద్యాధికారి రవి పాల్ హెచ్చరించారు. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం సక్రమంగా సమయాపాలన పాటించాలని హెచ్చరించారు. రోగులకు సరఫరా చేసే భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం రోగులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆస్పత్రిలో రోగులతో వైద్య సేవలు, సౌకర్యాలు గురించి రోగులతో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వసుంధర దేవి, బిపి మిషన్లు సక్రమంగా పనిచేయడం లేదని, ఆక్సిజన్ పాయింట్స్ సక్రమంగా నిర్వహించలేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని డి సి హెచ్తో చర్చించారు. నూరు పడగల ఆసుపత్రిలో 100కు పైగా సాధారణ కాన్పులు చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. త్వరలోస్థానిక ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్యులను నియమిస్తున్నట్లు వెల్లడించారు. మూగ చెవిటి బాధితులకు ప్రత్యేక డాక్టర్ నియమిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు.

కోర్టు ఆదేశించినా పట్టాల పంపిణీలో నిర్లక్ష్యమేనా

- పాలసముద్రం గ్రామ రెవెన్యూ సదస్సులో లబ్దిదారుల విన్నపం

గోరంట్ల, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఫిర్యాదు చేస్తున్న బాధితులు

పాలసముద్రం రెవెన్యూ గ్రామ సదస్సులో హైకో ర్టు ఆదేశాలు అమలు పరిచి ఉత్తర్వుల ప్రకా రం మా కుటుం బాలు స్వాధీన అనుభవంలో వున్న నివాస ఇంటి స్థలాలకు చట్టబద్ధ నివాస హక్కులు కల్పించాలని ఇళ్ల స్థలాల పోరాట సమితి కార్యదర్శి అంజనాదేవి అధ్యక్షతన శుక్రవారం డిప్యూటి తహశీల్దార్‌కు అర్జీలు అందచేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజక వర్గం కన్వీనర్ కొండా వెంకటేష్ మాట్లాడుతూ పేద కుటుంబాలు, సొంత ఇళ్లులేని నిరుపేద దళిత, మైనార్టీ, బిసి వర్గాల కుటుంబాల వారు రోజువారి వ్యవసాయ కూలి, పాచిపని, భవన నిర్మాణ కూలీ మీద ఆధారపడి వచ్చిన ఆదాయంతో పాలసముద్రం రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 125లో గుడిసె, తాత్కాలికంగా ఇళ్లు కట్టుకుని నివాసం వున్నారని ఇది తప్ప వీరికి వేరే ఆధారం లేదని, నివాస స్థలాలకు హక్కులు కల్పించాలని గతంలో అనేకమార్లు అర్జీలు ఇచ్చారు. చివరికి హైకోర్టును ఆశ్రయించగా పేదలకు 2 నెలల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని జూలై 2న ఆదేశించడం జరిగిందని హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని జూలై 5, 10 తేదీల్లో అడిగినా ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదన్నారు. అదేవిధంగా మా ప్రాంతంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్‌కో, మండల అభివృద్ధి అధికారులను గతంలో అనేక మార్లు విజ్ఞప్తులు చేశామని విద్యుత్, మండల అభివృద్ధి అధికారులు ఎండార్స్‌మెంట్ వరకు స్పందించారు తప్ప విద్యుత్ సౌకర్యం కల్పించలేదన్నారు. కాలనీలో వృద్ధులు, గర్భవతులు, పిల్లలు రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షం, తీవ్రమైన చలి, విషపురుగులు, దొంగల భయంతో కాలనీలో వున్నారన్నారు. తాత్కాలిక విద్యుత్ ఏర్పాటు, అధిక లోడుతో నాణ్యమైన విద్యుత్ లేక విద్యుత్ కనెక్షన్లు నిత్యం కాలిపోతూ ఏ సమయంలో ఏ ప్రాణానికి ప్రమాదం వుందోనని ప్రాణభయంతో బ్రతుకుతున్నారని వ్రాత పూర్వకంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు ఆంజనేయులు, భాస్కర్, లక్ష్మీదేవి, అచ్చమ్మ, వెంకటలక్ష్మమ్మ, నూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారంకై సదస్సులు

గుత్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజలు ఎదు ర్కొంటున్న భూ సమస్యల పరి ష్కారానికి ప్రభు త్వం ప్రతిష్టాత్మకం గా రెవెన్యూ సదస్సులను నిర్వ హిస్తోందని తహ శీల్దార్ ఓబులేసు, మున్సిపల్ కమీ షనర్ జబ్బార్ మియాలు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని చెట్నేపల్లి గ్రామం లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కొలతలు తేడా, సర్వే నెంబర్ మార్పు, ఇత్యాది సమస్యల పరిష్కారానికి పలువురు రైతులు తమ దరఖాస్తులను అందచేశారు. త్వరలో వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సూర్యనారాయణ, మండల సర్వేయర్ సాయి, విఆర్ఓ సురేంద్ర, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు లేపాక్షి ఆలయ చైర్మన్ అన్నదానం

గర్భవతలకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

లేపాక్షి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం మండలంలోని 75 మంది గర్భవతులకు డాక్టర్ వెంకటచిరంజీవి ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటచిరంజీవి వారికి పలు సూచనలు, సలహాలు అందచేశారు. పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ క్షేమంగా వుంటారన్నారు. పరీక్షల అనంతరం రమామణి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రామానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ సుబ్రమణ్యం, వైద్యసిబ్బంది, రమానందన్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

చేయని తప్పుకు మైనర్ బాలుడికి శిక్ష

- మైనర్ అని కూడా చూడకుండా చితకబాదిన లేపాక్షి పోలీసులు
- సంబంధం లేని విషయంలో ఆ బాలుడిపై కేసు నమోదు

లేపాక్షి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

హెయిర్ కటింగ్ కోసం స్నేహితుని బండి ఎక్కడమే ఆ విద్యార్థి పాలిట శాపమైంది. చేయని తప్పుకు చితకబాదిన పోలీసులు ఆ విద్యార్థిపై కేసు కూడా నమోదు చేశారు. లేపాక్షి మండలంలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన ఓ విద్యార్థి లేపాక్షి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. గురువారం ఉదయం హెయిర్ కటింగ్ చేయించుకోడానికి వెళుతుండగా తన పాఠశాలకే చెందిన 9వ తరగతి విద్యార్థి ద్విచక్ర వాహనంలో వెళుతూ ఆ విద్యార్థిని కూడా ఎక్కించుకున్నాడు. ఇరువురు లేపాక్షికి వెళుతుండగా పోలీసులు ద్విచక్రవాహనాన్ని ఆపి ఆ ఇద్దరు విద్యార్థులు ద్విచక్రవాహనాన్ని దొంగలించి తీసుకెళుతున్నారని విచారణ పేరుతో పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లారు. 8వ తరగతి విద్యార్థి తనకు ద్విచక్రవాహనం కూడా నడిపేది రాదని తాను దొంగతనం చేయలేదని హెయిర్ కటింగ్ కోసం వెళుతుండగా తన స్నేహితుడు ద్విచక్రవాహనంలో దించుతానని ఎక్కించుకున్నట్లు పోలీసులతో మొరపెట్టుకున్నాడు. ఆ విద్యార్థి మాటలను పట్టించుకోని ఎస్ఐ బండిని దొంగలిస్తారా అని విచక్షణారహితంగా చితకబాదాడు. విషయం తెలుసుకున్న ఆ విద్యార్థి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు స్టేషన్‌కు వెళ్లి ఆ బాలుడు చాలా అమాయకుడని పాఠశాలలో కూడా సత్ప్రవర్తనతో వుంటాడని దొంగతనం చేయలేదని ఎంత చెప్పినా పోలీసులు మాత్రం వినలేదు. దొంగతనం విషయంలో విచారణ కూడా చేయకుండానే అమాయక బాలుడిపై కేసు నమోదు చేశారు. పాఠశాలలో చదివే విద్యార్థిని చితక బాధడంతో పాటు కనీస విచారణ కూడా చేయకుండా కేసు నమోదు చేయడం పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన పోలీసులే ఇలా అమాయకుడైన ఒక మైనర్ బాలుడిపై అక్రమ కేసు బనాయించి ఆ విద్యార్థి భవిష్యత్తును నాశనం చేయడం ఎంత వరకు సమంజసమో వారే ఆలోచించుకోవాలి.

లేపాక్షి పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిఐఒ

లేపాక్షి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

వివరాలు తెలుసుకుంటున్న అధికారి

లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి నాగేంద్రనాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్‌తో పాటు వైద్య ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందచేశారు. ఫార్మసీ, లేబర్ రూమ్‌లతో పాటు ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేస్తున్న విధానాన్ని పరిశీలించడంతో పాటు సంబంధిత అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామాలకు సంబంధించిన ఏఎన్ఎంలతో గ్రామాల్లో అమలవుతున్న వైద్య విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటచిరంజీవి, ఎంపిహెచ్ఇఒ సుబ్రమణ్యం, సిహెచ్ఒ సీతామాలక్ష్మి, వైద్యఆరోగ్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

గుత్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ర్యాలీ చేస్తున్న దృశ్యం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన దేశ హోంమంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని వర్గాల సమాన ప్రాధాన్యత పొందుతున్నాయంటే అందుకు అంబేద్కర్ కృషి కారణమన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో రాజీమానా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా నాయకులు గద్దల నాగభూషణం, సిపిఐ కార్యదర్శి రామదాసు, వాల్మీకి నాయకుడు బాచి, కెవిపి మల్లికార్జున, రామంజి, విజయ్, నరసింహ, రాజు, నజీర్, రాముడు, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలి

డి.హిరేహాళ్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న సంఘాల సమైఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మరియు కలెక్టర్ ఆదేశాల మురకు ఈ నెల 14వ తేదీ నుండి 24వ తేదీ వరకు జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా జాతీయ వినియోగదారుల వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా శుక్రవారం పులకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జిల్లా వినియోగదారుల సంఘాల సమైఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆన్లైన్ కొనుగోళ్ల పై అప్రమత్తంగా వుండాలన్నారు, నాణ్యత ప్రమాణాలపై రాజీ పడకూడదన్నారు, ఆన్లైన్ కొనుగోళ్లద నాణ్యత లోపాలపై వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారంగా ఫిర్యాదు చేయాలన్నారు. ఈ రక్షణ చట్టం ఈ కామర్స్ లావా దేవీలపై రక్షణ కల్పిస్తుందన్నారు. ముఖ్య అతిదిగా విచ్చేసిన రాయదుర్గం మండల వినియోగదారుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ విద్యార్థులకు వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతలపై సమగ్రమైన అవగాహన కల్పించారు. పాఠశాల వినియోగదారుల క్లబ్ కన్వీనర్ మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఓబులపతి కల్తీలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంకనూ ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సి చైర్మెన్ బసవరాజు, సర్పంచ్ దొనప్ప, ఉపాధ్యాయులు జ్యోతిర్మయి, స్వామినాథ్ రెడ్డి, జ్యోత్స్న, ముతమ్మాల్, ఓబులేషు, నిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫారం కార్యక్రమం

రాయదుర్గం, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

పట్టణంలోని టౌన్ ప్లానింగ్ సంబంధించిన సమస్యల పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డైరెక్ట ఆఫ్ టౌన్, కంట్రీప్లానింగ్ వారి ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి శుక్రవారం కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10గంటల నుండి నిర్వహించిన ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ కార్యదర్శులు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్, లైసెన్సు ఇంజనీర్లు వారి సహకారంతో ప్రజల సందేహాలను, సమస్యలను కొన్ని పరిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ సంబంధిత సమస్యలు ప్రతి శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణ ప్రజలు సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

పురానికి వైసీపీ కీలక పదవులు

హిందూపురం డిసెంబర్ 20 ప్రభాతవార్త

దీపిక వేణు రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

వైస్సార్సీపీ హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి సిఫార్సుతో పార్టీ కమిటీలలో హిందూపురానికి కీలక పదవులు లభించాయి. పార్టీ హై కమాండ్ నుంచి ఈ మేరకు నియామక పత్రం అధికారికంగా విడుదలైంది. మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నాగమణి, బూత్ కమిటీల జిల్లా అధ్యక్షులుగా వాల్మీకి లోకేష్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడిగా మహేష్ గౌడ్., మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా మార్కెట్ చాంద్ బాషా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డిని కలిసి నాయకులు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదాల నివారణకు కంపచెట్లు తొలగింపు

డి.హీరేహాళ్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

రోడ్డుకిరువైపులా కంప చెట్లను తొలగిస్తున్న జేసిబి.

రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన కంపచెట్లను తెదేపా నాయకులు రామాంజినేయులు తన సొంత ఖర్చులతో తొలగించారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని దొడగఘట్ట గ్రామం నందు బాదనహాళ్‌కు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించి వాహన చోదకులకు ఎదురైయే ఇబ్బందులను తొలగించి తన మానవత్వం చాటుకున్నారు. ఈ నేపథ్యంలో దాత మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపుల కంచెట్లు పెరగినందున ఎదురెదురు వాహనాలు కనిపించడం లేదని, ఈ కంపచెట్లు రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారాయని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి సూచించడంతో కంపచెట్ల తొలగింపుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. దొడగఘట్ట, కాదలూరు, బాదనహాళ్ గ్రామాలకు వెళ్లే రహదారిపై ప్రధాన మలుపుల వద్ద కంపెచట్లు తొలగింపుతో వాహన చోదకులకు ప్రమాదాలను నివారించారు.

అధికారిక ప్రకటణ వెలువడ్డాకే సోలార్ కు భూములు

డి.హిరేహాళ్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

తహాసీల్దార్ కు వినతిపత్రం అందిస్తున్న రైతులు.

సోలార్ పేరుతో మీ వద్దకు వచ్చే ప్రైవేటు వ్యక్తులను నమ్మి మోసపోరాదని తహసీల్దార్ అనిల్ కుమార్ అన్న దాతలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని పంచాయితీ కార్యలయం ఆవరణలో సర్పంచ్ అక్కీ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ నేపథ్యంలో రైతులకు పలు సూచలను చేస్తూ మండలంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు సోలార్ కు భూములు కావాలని నేరుగా రైతుల వద్దకు వెళ్ళి అగ్రిమెంట్లు చేసుకునేందుకు సిద్ధపడుతున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. ఈ విషయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని అధికారికంగా ప్రకటన వెలువడ్డాకే సోలార్ ఏర్పాటుకు సమ్మతమైన రైతులు తమ భూములను సోలార్ ఏర్పాటు యజమానులకు లీజుకు ఇచ్చి చట్టపరమైన విధివిధానాలను అనుసరించి నిబంధనల మేరకు లీజ్ అగ్రిమెంట్లు చేసుకోవాలని తహసీల్దార్ రైతులకు చెప్పారు. సోలార్ ఏర్పాటుదారులకు భూములను లీజుకిచ్చి మోసపోయిన తర్వాత రెవెన్యూ అధికారులుగా తామేమి చేయలేమని అందుకే ముందు జాగ్రత్తగా తెలియచేస్తున్నట్లు తహసీల్దార్ రైతులకు తెలిపారు. రైతులు తమ భూ సమస్యలను సదస్సులో తమ దృష్టికి తెస్తే పరిష్కారం కు చర్యలు చేపడతామని అందుకే సదస్సులను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ రైతులకు తెలిపారు. ఈ సదస్సులో బీరగోండ తిప్పేస్వామి మాట్లాడుతూ గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 461 లోని 12,000ల ఏకరాల గ్రేసింగ్ గ్రౌండ్ భూమిని 150 మంది రైతులు సాగు చేసుకుంటున్నారని వారికి పట్టాలు మంజూరు చేసి రైతు పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వాలని తహస

03ATP20_03ATP20.qxd 20-12-2024 PM 11:14 Page 1

రాంభూపాల్ రచనలు విజ్ఞాన దీపికలు

పాలక ప్రభుత్వాలు అనుసరించి విధానాలు మారాలి

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచ పాలెం వెల్లడి

అనంతపురం, డిసెంబర్ 20, (ప్రభాతవార్త బ్యూరో)

నిర్భయ గొంతుకతో వి రాంభూపాల్ చేసిన రచనలు విజ్ఞాన దీపికలుగా ఉపయోగ పడుతాయని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ రాసిన మూడు పుస్తకాలను నేడు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ ఎం భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతును ముంచుతున్న పాలకుల విధానాలు పుస్తకాన్ని డాక్టర్ గేయానంద్, విద్వేష రాజకీయాలు పుస్తకాన్ని ప్రొఫెసర్ రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి, అసమానతలు ఆర్థిక విధానాలు పుస్తకాన్ని సత్యబోస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాచపాళెం మాట్లాడుతూ ప్రశ్నించడమే నేరమైపోతున్న రాజకీయ వ్యవస్థలో నిజాన్ని నిర్భయంగా చెప్పడమే పెద్ద సాహసమైందన్నారు. ఎన్నికల సమయంలో అసాధారణ హామీలు ఇచ్చి, అధికారంలోకి రాగానే ఆ ప్రజల్ని అణచివేయడం పాలకులకు అలవాటుగా మారింది. ప్రజలంటే చులకన, సంపన్నులంటే ఆలింగనం అని రుజువు అవుతుంది. ఇలాంటి సందర్భంలో వి. రాంభూపాల్ రోజువారీ ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూనే, సమకాలీన ఆర్థిక రాజకీయ సామాజిక పరిస్థితులపై అనేక వ్యాసాలు రాస్తున్నారు. మార్పు రావడం అంటే పార్టీలు ప్రభుత్వాలు మారడం కాదని అవి అనుసరించే విధానాలు మారాలని తన రచనల ద్వారా బలమైన ప్రత్యామ్నాయ అవసరాన్ని చాటి చెప్పారని తెలిపారు.

వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం తెస్తున్న చట్టాలు, కార్పొరేట్ అనుకూల విధానాలు మన జిల్లా రైతులపై చూపే దుష్ప్రభావాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించారని మాజీ ఎంఎల్సీ డాక్టర్ గేయానంద్ తెలిపారు. నీటి కోసం ఎదురుచూస్తున్న జనం ఒకవైపు, పాలకుల నిర్లక్ష్యం వల్ల వందల టిఎంసి ల నీరు వృధాగా సముద్రం లో కలిసిపోతున్న తీరు మరొక వైపు వుందన్నారు. గిట్టుబాటు ధరలు అందని రైతాంగం అప్పుల్లో కూరకపోతుంటే దళారులు సంపన్నులవుతున్న తీరును రాంభూపాల్ తన రచనల్లో సమగ్రంగా వివరించారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అత్యధిక మంది ప్రజల జీవితాల ను దుర్భరం చేస్తున్నాయని ప్రముఖ బడ్జెట్ విశ్లేషకులు సత్యబోస్ అన్నారు. ఒకవైపు దేశం అభివృద్ధి అంటూనే మరోవైపు పేదలు సంక్షేమ పథకాల కోసం ఎగబడు తున్న తీరు పాలకుల మాటలకు ఆచరణకు ఉన్న వ్యత్యాసాన్ని తెలుపుతుంది. ప్రపంచ ఆకలి సూచికలో స్థానంలో ఉంటున్నాం ముఖ్యంగా దళితులు బలహీన వర్గాలు వారు జీవితాలు ఎలా దుర్భరమవుతున్నాయో రాంభూపాల్ రచనల్లో సోదాహరణంగా వివరించారు ఈ పుస్తకాలను విద్యార్థులు యువత విస్తృతంగా అధ్యయనం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టరు గేయానంద్, ఎస్.ఎం.బాషా, రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, సత్యబోస్, సిపిఎం సీనియర్ నాయకులు జి. ఓబులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, న్యూడెమోక్రసీ నాయకులు ఏసురత్నం, అడ్వకేట్ రామకృష్ణారెడ్డి, తరిమెల అమరనాథ్ రెడ్డి, చంద్రశేఖర్, జయరామప్ప, శేకన్న, గోవిందరాజులు, నబిరసూల్, కె వి రమణ, రాంకుమార్, డాక్టరు ప్రసూన, వేణుగోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప, వి.సావిత్రి, ఎస్ నాగేంద్ర, ఎం బాలరంగయ్య, నగర కార్యదర్శి వి రామిరెడ్డి, ఆర్. వి. నాయుడు, చంద్రశేఖర రెడ్డి, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మండల అధికారులు

నల్లచెరువు, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు శుక్రవారం సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆయా శాఖల పనితీరును వివరించారు. గ్రామ ప్రజలకు అవసరమైన పథకా ల గురించి ప్రజల సమస్యలకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సమస్యలపై అధికారులు ఆయా శాఖల పనితీరుతో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశాలకు, అధికారులకు ప్రజా వేదికకు దుమ్ము కొడుతున్నారని అధికారుల పనితీరు బాగుంటే సమస్యలు రావని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క అధికారులు ఉద్యోగరీత్య సమయపాలన పాటించి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రజలకు సేవలు అందించాలని అధికారులు, ప్రజా వేదికకు ఎవరైనా హాజరు కాకుంటే మెమోలు పంపించాలని ఎంపిడిఓ రఘునాథ్ గుప్తకు సూచించారు. అనంతరం ముందుగా విద్యాశాఖ అధికారి తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విధాలుగా ఉపయోగపడే అపార కార్డులు విద్యార్థులందరూ నమోదు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ కల్పణారెడ్డి స్కూల్ నందు ఆర్‌బిఎఫ్ ప్రవేశపెట్టామని, గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామ వీధుల్లో వచ్చే మురికి నీటిని అరికట్టాలని సర్పంచులకు సూచించారు. వీధులు బాగుంటే దోమలు రాకుండా గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పశుశాఖ నుండి డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ మళ్లీ హైబ్రాన్ పశువుల గడ్డి దాన ఉచిత గడ్డి పంపిణీకి రిపోర్ట్స్ పంపించామని తెలిపారు. వ్యవసాయశాఖ అధికారి ఏఓ భారతి రైతులకు సులువుగా స్ప్రే చేసుకోవడానికి డ్రోన్ సౌకర్యం సబ్సిడి ద్వారా ప్రభుత్వం కేటాయించిందని, వాటిని ఆపరేటింగ్ చేయడానికి ట్రైనింగ్ కోర్సుకు అప్లైచేసుకోవాలని, వాటి ధర రూ.10లక్షలు ప్రభుత్వం సబ్సిడి 40%కలగదని, కావాల్సిన రైతులు అప్లై చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మేజర్ పంచాయితీ సర్పంచ్ పంచరత్నమ్మ మాట్లాడుతూ గ్రామంలో పలుచోట్ల కొద్దిపాటి వర్షానికి గుంతలుగా మారడంతో రోడ్లను బ్రిడ్జీల ఏర్పాటు, అదే విధంగా గ్రామంలో నీటి కొరత తక్కువగా ఉన్నందున పురాతన ట్యాంకు తక్కువ నీటిని స్టోరేజ్ చేసుకొని గ్రామ ప్రజలకు నీటిని సరఫరా అవుతుందని, లీకేజీలతో పాడైపోవడంతో ఏ క్షణమైనా కూలడానికి సిద్ధంగా ఉన్న వాటర్ ట్యాంకు ఉందన్నారు. అధికారులు గమనించి నూతన ట్యాంకు కోసం శాంక్షన్ చేయాలని సర్పంచ్ కోరారు. ఈ ప్రజా వేదికకు ఈఓఆర్డీ శకుంతల, డిటి రవినాయక్, ఏఓ రామకృష్ణ, ఆర్‌డబ్లుఎస్ కవిత, ఇరిగేషన్ ఏఈ ఆదెమ్మ, వైస్ ఎంపిపి నారాయణస్వామి, గ్రామ సర్పంచులు హర్షవర్ధన్ నాయకుడు, యూసుఫ్, గంగాదేవి, ఎంపిటిసి బాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మాధవి లత, సద్దపల్లి సుమీయా తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి హాజరైన మండల అధికారులు, నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రఘునాథ్‌గుప్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రమణారెడ్డి.

శకుంతలమ్మ మరణం కార్మిక, మహిళా రంగానికి తీరని లోటు

- సంస్మరణ సభలో నేతలు

అనంతపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

కామ్రేడ్ శకుంతలమ్మ గురువారం అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని.. శకుంతలమ్మ మరణం కార్మిక, మహిళా రంగానికి తీరని లోటు అనిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్‌లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్‌జిఓ హోంలో కామ్రేడ్ శకుంతలమ్మ సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ఏఐటియుసి మాజీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వివిధ బాధ్యతల్లో పని చేసిన ఆమె 40 సంవత్సరాలుగా పీడిత ప్రజల కోసం పార్టీలో వివిధ బాధ్యతలు తీసుకొని నిర్విరామంగా అలుపెరుగని పోరాటాలు చేసిన నిబద్ధత కలిగిన కమ్యునిస్టు నాయకురాలు శకుంతలమ్మ అని కొనియాడారు. నిజాయితీ, నిబద్ధతలతో పార్టీ క్రమశిక్షణతో ముందుకు నడుస్తూ కార్యకర్తలను ఆప్యాయంగా కుంతలమ్మ పలకరించేవారన్నారు. ఎగువ, మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన పేద ప్రజల పట్ల ప్రేమ, వాత్సల్యం కలిగిన ఆమె నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కార్మికులకు కనీస వేతనాలు, పని భద్రత కల్పించాలని జరిగిన ఉద్యమాల్లో అగ్ర భాగాన నిలిచారన్నారు. ఆమె భర్త బ్యాంకు ఉద్యోగుల ప్రముఖ నాయకులు రుషేంద్రబాబు అడుగు జాడల్లో పార్టీ సిద్ధాంతంలో భాగమైన గతి తార్కిక భౌతిక వాదాన్ని దృఢంగా విశ్వసించిన నాస్తికురాలు శకుంతలమ్మ అన్నారు. కార్మికులు, మహిళల సమస్యలపై నిర్వహించిన అనేక ఉద్యమాల్లో కేసులకు, జైళ్లకు భయపడకుండా ఉద్యమాలు నిర్వహించారన్నారు. సిపిఐ అనంతపురం, సత్యసాయి జిల్లా కార్యదర్శిలు జాఫర్, వేమయ్యలు మాట్లాడుతూ.. మహిళా సాధికారత కోసం, మహిళలపై ఆకృత్యాలు, అరాచకాలకు వ్యతిరేకంగా, మహిళా చట్టాల అమలుకోసం సమున్నత పోరాటాలు శకుంతలమ్మ నిర్మించారన్నారు. మహిళా ఉద్యమాల్లో హుందాగా వ్యవహరించడం ఆమె నైజమన్నారు. పార్టీ అభివృద్ధి, విస్తరణ గురించి తపన పడేవారన్నారు. శకుంతలమ్మ మరణం మహిళా సమాఖ్య కార్మిక ఉద్యమానికి తీరని లోటన్నారు. ఆమె జీవించినంత కాలం పార్టీ హోల్ టైమర్‌గా సమాజం కోసం సేవ చేసి మరణించిన తర్వాత తన శరీరాన్ని వైద్య విద్యార్థుల పరిశీలన కోసం దానం చేసిన స్ఫూర్తి ప్రదాత శకుంతలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, వ్య.కా.సం. జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, గుంతకల్ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, అనంతపురం నగర సహాయ కార్యదర్శి రమణ, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, నగర అధ్యక్షులు చిరంజీవి, ఎఐఎస్ఎఫ్ మహిళా సమాఖ్య మాజీ నాయకులు కుమరబేగం, వైసీపీ నాయకులు కెవి.రమణ, గిరిజన సమాఖ్య నాయకులు వైయల్ రామాంజినేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్, ఇన్సాఫ్ జిల్లా నాయకులు అల్లీపీరా, గొర్ల పెంపకదార్ల సంఘం నాయకులు పోతులయ్య, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు, చేనేత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి, మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఆటో యూనియన్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంస్మరణ సభలో మాట్లాడుతున్న వివిధ పార్టీకలు చెందిన నేతలు

రూరల్ క్రికెట్ లీగ్‌లో ఏఎస్ఏ,ధర్మవరం జట్లు విజయం సాధించాయి

పూర్ణ

చంద్రిక,చైత్ర

హన్సీరెడ్డి

అనంతపురం క్లాక్‌టవర్,డిసెంబర్20,ప్రభాతవార్త: ఏడిసిఏ మరియు ఆర్టిటీ రూరల్ క్రికెట్ లీగ్ అండర్-15 అబ్బాయిలు,అండర్-16 బాలికలు ఏఎస్ఏ,ధర్మవరం జట్లు తమ ప్రత్యర్థులపై విజయం సాధించాయి.ఏఎస్ఏ 25 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 352 పరుగులు చేశారు.బ్యాటర్లు పూర్ణ చంద్రిక 86 బంతుల్లో 158,చైత్ర 84 బంతుల్లో 155 పరుగులు చేశారు.నార్చల 13.1 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 51 పరుగులు చేశారు.బౌలర్ హన్సి రెడ్డి 7,మాన్విత 3 వికెట్లు తీసుకున్నారు.ఏఎస్ఏ 301 పరుగులతో గెలచింది.విన్సెంట్ మైదానంలో గుంతకల్లు వర్సెస్ ధర్మవరం జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.గుంతకల్లు 13 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేశారు.ధర్మవరం 9.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 67 పరుగులు చేశారు.ధర్మవరం 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

22న జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పుట్లూరురోడ్డులో వున్న వైష్ణవి స్కూల్‌లో ఈ నెల 22న 1వ ఓపెన్ జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి ఎం.సాయిబాబా, అధ్యక్షులు యు.శివయ్యలు తెలిపారు. స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ అనంతపురం జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుండి సబ్ జూనియర్, క్యాడెట్, జూనియర్, సీనియర్ విభాగంలో 150 మందికిపైగా క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు వారు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బాణా నాగేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పుట్లూరురోడ్డులో వున్న ఎఎన్ఆర్ కళ్యాణమండపంలో శుక్రవారం జరిగిన పుట్లూరు వారి వివాహ వేడుకకు మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులైన లావణ్య, జగదీశ్వర్‌రెడ్డిలను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు.



వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న బాణా నాగేశ్వర్‌రెడ్డి

నందమూరి నగర్ చర్చిలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు.

అనంతపురం రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త : అనంత రూరల్ మండలం కక్కల పల్లి కాలనీ పంచాయతీ లోని నందమూరి నగర్ లో గల కల్వరి రివైవల్ చర్చ్ స్థానిక సంఘ కాపరి రెవ యం జహంగీర్ జాషువా అధ్యక్షతన ముందస్తుగా ప్రీక్రిస్మస్ వేడుకలు దేవునికి మహిమకరముగా నిర్వచించారు. ఈ కూడికకు ముఖ్యఅతిథిగా ముఖ్య ప్రసంగికులుగా అనంత జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు హాజరై మాట్లాడుతూ బైబిల్ గ్రంధము నుంచి దేవుడు మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను, అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను. మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. దేవుడు మనలను నాశీర్వదించుటకు తన కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకమునకు పంపెనని బోధించారు.తర్వాత సండే స్కూల్ పిల్లలు యాక్షన్ సాంగ్స్ స్కిట్స్ ద్వారా దేవుని నామాన్ని ఘనపరిచారు. అనంతరం అన్నధానము చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ రూఫస్ కుమార్ పాస్టర్ లాబాను సుధాకర్ పాస్టర్ సుధాకర్ రెడ్డి పాస్టర్ మల్లికార్జున పాల్ మరియు కల్వరి రివైవల్ ప్రార్థన మందిర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నందమూరి నగర్ చర్చిలో శ్రీ క్రిస్మస్ వేడుకలు నివసిస్తున్న దృశ్యం.

విశ్వహిందూపరిషత్ హైందవ బహిరంగసభను విజయవంతం చేయండి

అమడగూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త

విజయవాడలో జనవరి 5న జరిగే విశ్వహిందూపరిషత్ హైందవ బహిరంగసభను విజయవంతం చేయాలని మండల బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి కరపత్రాలను శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేవాలయాల ఆదాయాన్ని కేవలంన ధర్మప్రచారానికి, సేవలకు మాత్రమే ఉపయోగించాలన్న దేశవ్యాప్తంగా ఉద్యమంలో భాగంగా హిందువుల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వాలు వెంటనే స్పందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి లక్షలాది మంది హిందువులు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టి మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ హరినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు, బిజెపి ఆర్గానిక్ స్టేట్ కన్వీనర్ శరత్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాము, మండల కన్వీనర్ ఇందుకూరు సురేందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు వేమనారాయణ, బూత్ అధ్యక్షులు ఇందుకూరు మాధవరెడ్డి, విశ్వహిందూపరిషత్ మండల అధ్యక్షులు కె.సుబ్రమణ్యం, ప్రఖండ సంఘటన కార్యదర్శి డి.లీలావతి, పి.ఆంజనేయులు, హరీష్, భజన కళాకారుల మండల అధ్యక్షులు బి.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ భూములను పరిశీలించిన సిపిఐ నాయకులు

పుట్లూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో వున్న అగ్రిగోల్డ్ భూములను శుక్రవారం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి, తిరుపతిరావులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు మాట్లాడుతూ దశాబ్దాకాలంగా ఆంధ్రప్రదేశ్‌లో అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు వారికి న్యాయం చేయడంలేదన్నారు. కూటమి ప్రభుత్వమైన ఐఎఎస్, ఐపిఎస్‌లతో కూడిన కమిటీ వేసి బాధితులకు సమగ్ర న్యాయం దిశగా అడుగులు వేయాలన్నారు. అనంతపురం జిల్లాలో అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలను పరామర్శించడానికి రావడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 800 మంది, తెలంగాణలో 200 మంది, కర్ణాటకలో 400 మంది. ఒరిస్సాలో 200 మంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అగ్రిగోల్డ్ బాధితులకు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామని హామి ఇచ్చిందని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోకపోతే సంక్రాంతి తరువాత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కుళ్లాయప్ప, సిద్ధేశ్వర, జిల్లా అధ్యక్షులు నారాయణప్ప, సిపిఐ పార్టీ నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి, తాడిపత్రి నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య, తాడిపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, ఏపి వ్యవసాయకార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు పెద్దిరాజు, శీన, ఓబులపతి, పెద్దన్న, బాలు, బాలకొండయ్య, దావీద్, దేవరాజు, వెంకటశివ, సురేంద్ర, నాగరంగయ్య, నడిపి నారాయణ, ధన, నవీన్, అగ్రిగోల్డ్ బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ భూములను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

క్రీస్తు బోధనలతో మానవాళికి మేలురాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత

అనంతపురం , డిసెంబరు 20, (ప్రభాత వార్త బ్యూరో)క్రీస్తు బోధనలు ఆచరణీయమని, దయామయుడు అయిన ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, శత్రువులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతిదూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని, ప్రేమ..శాంతితో జీవిస్తూ ఆ ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, టీడీపీ నాయకులు ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ ఓ లావణ్య ఉద్యాన పంటలకు సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహంహెచ్ వో లావణ్య

బుళదేవరచెరువు, డిసెంబర్ 20, ప్రభాతవార్త : ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఉద్యాన శాఖ అధికారి లావణ్య తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ...పండ్ల తోట ల రైతులు కోత అనంతరం క్లీనింగ్, గ్రేడింగ్ మరియు ప్యాకింగ్ చేసుకోవడానికి ప్యాక్ హౌస్ నిర్మానికి 2 లక్షల రూపాయలు, నీటి వనరుల పథకం ద్వారా ఫారం పాండ్ 20 20 3 మీటర్లు నిర్మాణానికి 75000 రూపాయలు, కమ్యూనిటీ ఫారం పాండ్ 100 100 3 మీటర్లు నిర్మాణానికి 20 లక్షల రాయితీ అందిస్తారన్నారు. నాణ్యమైన ఉద్యాన పంటలు పండ్చిచడానికి పాలిహౌస్ నిర్మాణానికి ఎకరాకి 16.88 లక్షలు, షేడ్ నెట్ నిర్మాణానికి 14.20 లక్షలు, కలెక్షన్ సెంటర్ నిర్మానానికి వ్యక్తిగత రైతులకు 40 శాతం రాయితీతో (గరిష్టంగా 6 లక్షలు), సోలార్ కోల్డ్ రూమ్ నిర్మానానికి వ్యక్తిగత రైతులకు 35 శాతం (గరిష్టంగా 4.37 లక్షలు) మరియు షీతల గ్నిడ్డగులకు 35 శాతం రాయితీతో ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందజేస్తుందని తెలిపారు. అంతేకాకుండా కొత్తగా పెట్టిన పండ్ల తోటలకు(మామిడి, దానిమ్మ, చీని, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, సీతాఫలం, జామ, అంజూర) మూడేళ్ళ వరకు నిర్వహణ రాయితీ ఇవ్వబడునని వివరాలకు సమీప రైతు సేవ కేంద్రం లేదా ఉద్యాన శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు .

కంప్యూటర్ ను అందచేసిన రేషన్ డీలర్లు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 20, ప్రభాతవార్త : స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి శుక్రవారం చౌక ధాన్యపు డిపో డీలర్లు కంప్యూటర్ ను డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసరెడ్డికి అందజేశారు.

గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ విషయంలో కూడా పార్టీలు చూశారు

మొదటిపేజి తరువాయి... వారు ఆర్థిక సాయం చేయాలని దరఖాస్తులు చేసుకున్నారు. ఎమ్మెల్యే సునీత చొరవ తీసుకుని సీఎంఆర్ఎఫ్ నిధులు వచ్చేలా చూశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో 9 మందికి 19 లక్షల 42వేల 354 రూపాయలు విలువల చెక్కులను అందజేశారు. బాధితులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం విషయంలో కూడా గతంలో రాజకీయాలు చూశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నారని, పేదల ఆరోగ్య విషయంలో ఎక

04ATP20_04ATP20.qxd 20-12-2024 PM 10:32 Page 1

ప్రతి ఓటమి విజయానికి సోపానమే

- ఘనంగా ముగిసిన పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్పీ

పుట్టపర్తి, డిసెంబర్ 20 (ప్రభాతవార్త):
శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలోని పెరేడ్ మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న పోలీస్ వార్షిక క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిశాయి. క్రీడా పోటీల్లో జిల్లా ఎస్పి రత్న కూడా పాల్గొనడం విశేషం. పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్పీ తాడు లాగే పోటీల్లో (టగ్గాఫర్) పాల్గొన్నారు. జిల్లా ఎస్పి జట్టు, ఏఎస్పి జట్లు హోరా హోరీగా తలపడగా, ఎస్పీ జట్టు విజయం సాధించింది. అనంతరం విజేతలకు ఎస్పీ బహుమతులు అందజేశారు. క్రీడా పోటీల వివరాలివే. ..పురుషులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో భాగంగా 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, 100 మీటర్స్ రిలే, 400 మీటర్స్ రిలే, హై జంప్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావలిన్ త్రో, యోగా, వాలి బాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించారు. మహిళలకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో భాగంగా 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, 100 మీటర్స్ రిలే, 400 మీటర్స్ రిలే, హై జంప్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావలిన్ త్రో, యోగా, కబడ్డీ పోటీలు నిర్వహించారు. డీపీవో స్టాఫ్ పురుషులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో భాగంగా 100 మీటర్స్, షాట్ పుట్, డిస్కస్ త్రో మహిళలకు స్పీడ్ వాక్, మ్యూజికల్ చైర్స్, షాట్ పుట్ పోటీలు నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారులకు బ్యాడ్మింటన్, డిస్కస్ త్రో, షాట్ పుట్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, 50 మీటర్స్ రన్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రత్న మాట్లాడుతూ రోజూ విధి నిర్వహణలో మానసికంగా, శారీరకంగా బందులు పడే పోలీసు సిబ్బందికి పాటల పోటీలు ఎంతో ఉల్లాసాన్ని కల్గి స్తాయన్నారు. అన్ని సబ్ డివిజన్లలోని పోలీసులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథి గా ఎస్పీ హాజరై మాట్లాడుతూ పోలీసులు నిత్యం పని ఒత్తిడితో సతమ తమయ్యే పోలీసులకు క్రీడలు, వ్యాయామంతో చాలా మేలు జరుగు తుందన్నారు. గెలుపోటములు సమానంగా తీసుకోవాలని తెలియజేశారు. హోదాలు మరచి, అందరూ ఒక టీంగా ఏర్పడి కష్టించాల్సి ఉంటుందన్నారు. చిన్న పెద్ద బేధాలు లేకుండా సిబ్బంది మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని, దీనివల్ల సమన్వయం పెరుగుతుందన్నారు. పోలీసుశాఖలో ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుఢ్యం కల్గి ఉండాలన్నారు. పోటీల విజేతలకు మెడల్స్ , సర్టిఫికెట్లను ఎస్పీ చేతుల మీదుగా విజేతలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు , ఏవో సుజాత, సూపరింటెండెంట్ సరస్వతి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, డీఎస్పీలు విజయ్ కుమార్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కేపీ మహేష్, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు వెంకటేష్, రామకృష్ణ, సూర్యనారాయణ, సుధాకర్, నాగరాజు, ఉషారాణి, స్వర్ణ, సుహాసిని, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఐలు వలి, మహేష్ , రవి కుమార్, ఆర్ఎస్ ఐలు వీరన్న, వెంకటేశ్వర్లు, ప్రదీప్ సింగ్, ప్రసాద్, ఏ ఆర్ ఏఎస్ఐ శ్రీరాములు, హోంగార్డ్ ఇన్చార్జ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తాడు లాగుడు పోటీల్లో పాల్గొన్న ఎస్పీ రత్న

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్పీ రత్న ఏఎస్పీ శ్రీనివాసులు

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీపై ఆరోపణలను ఖండించిన తెలుగు తమ్ముళ్లు

శింగనమల, డిసెంబర్ 20 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తెలుగు తమ్ముళ్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. గురువారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నివాసం వద్ద ఒక వ్యక్తి మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వాటిని ఖండిస్తూ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతిపైన ఆరోపణలు చేయడం మంచిది కాదని, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి వారికి అన్ని విధాలా అండగా ఉంటున్న ఎమ్మెల్యేపై కొందరు కావాలనే ఉద్దేశ్యంతో సోషియల్ మీడియాలో వీడియో వైరల్ చేయించారని, ఇటువంటి పద్ధతి మానుకోవాలని వారు హెచ్చరించారు. పత్రికా సమావేశంలో టిడిపి నాయకులు సి.వెంకటేష్, పెద్ద నాగముని, ఆయకట్టు ప్రెసిడెంట్ గార్లదిన్నె సత్య నారా యణ, మాసుల్ చంద్ర, రాష్ట్ర నా యీ బ్రాహ్మణ సంక్షేమాభివృద్ధి డైరెక్టర్ ఆదినారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, అనిల్, కాయల సురేష్ యాదవ్, శంకర్‌నారా యణ, మసూద్‌వలి, ఎ.సత్య నారాయణ, సురేష్, సురేంద్ర, బెస్త శంకర్, ఎన్‌పి వీరాంజి నేయులు, వడ్డే అంజి, ముని, శివశంకర్, తిరుమలేషు, రామ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రాంతీయ పాలిటెక్నిక్ కళాశాలల-2024 క్రీడోత్సవాలు ప్రారంభం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త
ప్రాంతీయ పాలిటెక్నిక్ కళాశాలల-2024 క్రీడోత్సవాలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమై 20వ తేది ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ హాజరుకాగా ప్రిన్సిపాల్ సి.జయ చంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని ఉమ్మడి అనంతపురం జిల్లా ఖ్యాతిని ఇనుమడింపచేయాలని ఆకాంక్షించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. బాలికల విభాగంలో ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్, వాలీ బాల్‌లో అనంతపురం కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో పివికెకె ఐటి కాలేజీ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బాలర విభాగంలో వాలీబాల్‌లో, బ్యాడ్మింటన్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్, ధర్మవరం కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. 100ఎం పరుగు పందెంలో కె.శ్రీవల్లి, అనంతపురం కళాశాల విద్యార్థిని మొదటి స్థానం పొందింది. 100ఎం రిలే విభాగంలో అనంతపురం పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థి ను లు విజేతలుగా గెలిచారు. బాలికల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ప్రభుత్వ పాలిటెక్నిక్, అనంతపురం విద్యార్థినులు సాధించారు.

ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

సుపథం టికెట్ల అక్రమాలపై సమగ్ర విచారణ జరుపాలి

-తన సిఫార్సు లేఖలతో సుపథం టికెట్లు అమ్ముకోవడం దిగ్భ్రాంతి కలిగించింది

-ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో సుపథం టికెట్ల అక్రమాలపై సమగ్ర విచారణ జరుపాలని ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుమలలో కొందరు దళారాలు తన సిఫార్సు లేఖలను ఉపయోగించి సుపథం టికెట్లు భక్తులకు అమ్ముకున్నట్లు కొన్ని మీడియా మాధ్యమాల్లో వచ్చిన కథనాలు తనను దిగ్భ్రాంతికి గురి చేశాయన్నారు. తన నియోజవర్గంలో కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులతో కలిసి వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లడానికి వీఐపీ బ్రేక్, సుపథం టికెట్ల సిఫార్సు లేఖలు తీసుకెళ్తుంటారని అది తనకు ఆ దేవుడు ఇచ్చిన వరంగా, దేవునికి చేస్తున్న సేవగా భావించడం జరిగిందితప్ప మరెలాంటి దుర్వి నియోగానికి తావు లేదన్నారు.

శుక్రవారం ఉదయం కొన్ని మీడియా మాధ్య మాల్లో తన సిఫార్సు లేఖలు దుర్వినియోగం అయినట్లు వార్తలు వచ్చాయని దానిపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఇందులో ప్రలోభాలకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. తిరుపతి పట్టణానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తికి సిఫార్సు లేఖ ఇచ్చానని అది కొందరు దళారుల చేతికి ఎలా చేరిందో అతన్ని విచారించి చర్యలు తీసుకోవాలని ఇందులో తన ప్రమేయం ఏమీ లేదని అన్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసిన విజిలెన్స్ అధికారులతో కూడా తాను మాట్లాడానని ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరడం జరిగిం దన్నారు. రెండున్నర దశాబ్దాలుగా శాసన సభ్యు నిగా, శాసన మండలి సభ్యునిగా ఉన్నానని భగవ ంతుడు తనకు కావలసినంత ప్రసాధించాడని భగవంతుని దర్శనానికిచ్చే సిఫార్సు లేఖలను అమ్ముకునేంత హీనమైన స్థితిలో లేనని, ఇలాంటి వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. మరోసారి ఎవరైనా తన పేరును వాడుకొని ఇలాంటి చర్యలకు పాల్పడితే వారికి తగిన బుద్ధి చెప్తామని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి హెచ్చరించారు.

శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

జీ తెలుగులో డిసెంబర్ 22న 35 చిన్న కథ కాదు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్

అనంతపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో
వినోదంతోపాటు విజ్ఞానం పెంపొందించే కార్యక్రమాలతో అలరించే తెలుగు ఈ సంవత్సరం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని 35 చిన్న కథ కాదు సినిమా ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలను స్మరించు కుంటూ ఆయనకు నిశాళులు అర్పిస్తోంది. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా 35 చిన్న కథ కాదు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ డిసెంబర్ 22 (ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు జీ తెలుగులో మాత్రమే.. గణిత శాస్త్రంలో అంకెలు సృష్టించే మాయాజాలం, ఆకట్టుకునరే కథాంశంతో మేళవించిన అసాధారణ, కథతో రూపొందించిన ఈ సినిమాకి నందకిషోర్ మిని దర శకత్వం వహించారు. ఈ సినిమాలో నివేధా థామస్, ప్రియదర్శి, విశ్వ దేవ్ రాచకొండ, గౌతమి కీలక పాత్ర లు పోషించారు. ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అలరించిన 35 చిన్న కథ కాదు సినిమాని జీ తెలుగు వేదికగా మీరూ చూసేయండి.

చిన్న కథ కాదు చిత్రం పోస్టర్

క్రికెట్ టోర్నీలో ౯౦ పరుగులతో గెలుపొందిన ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త
ఎస్‌వి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్కే యూనివర్సిటీ అంతర్ కళాశాల జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు ఆర్డిటి మైదానంలో నిర్వహించారు. మ్యాచ్ ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీ, ఏటిపి, బ్లూమూన్ డిసి కదిరి మధ్య జరిగిన పోరులో ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీ 259/6 (25 ఓవర్లు), అర్జున్ టెండుల్కర్ 122 పరుగులు,జయకృష్ణ 71 పరుగులు, బ్లూమూన్ డిసి కదిరి 169/6 ప్రశాంత్ 42 పరుగులు, వెంకట్ సాయి 26 పరుగులు, ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీ 90 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన యస్‌వి డిగ్రీ కళాశాల చైర్మన్ డా. సి.సోమశేఖర్‌రెడ్డి గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె విశ్వవిద్యాల యం అనంతపురం కన్వీనర్ డా. బి.జెస్సీ సెక్రెటరీ స్పోర్ట్స్ కళాశాల చైర్మన్ సి. సోమశేఖర్‌రెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి, ఆర్గనైజి ంగ్ చైర్మన్ డాక్టర్ ఎన్ఎవి .ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం.శ్రీనివాసు లు నాయక్, వివిధ డిగ్రీ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, క్రికెట్ క్రీడాకారులు, వివిధ అధ్యాపకులు పాల్గొన్నారు.

ట్రోఫీని చూపుతున్న ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల క్రీడాకారులు

నకిలీ విద్యార్థి, కుల సంఘాలపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీకి ప్రైవేట్ యాజమాన్యం పాఠశాలల సంఘం ఫిర్యాదు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త
నకిలీ విద్యార్థి, కుల సంఘాలు, యూట్యూబ్ చానల్స్, యూ ట్యూబ్ ఛానల్స్‌పై బెదిరింపులపై చర్యలు తీసుకోవాలని గత సోమవారం ఎస్పీకి అనం తపురం జిల్లా ప్రైవేట్ యాజమాన్యం పాఠశాలల సంఘం (అపుస్మా) జిల్లా కమిటీ ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవిశంకర్ ఇది ప్రసాద్, కోశాధికారి శ్రీనాథ్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. చాలా సంవత్సరాల తరబడి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగు తున్నదన్నారు. విద్యార్థుల ఉన్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా మన్నా రు. అయితే ఇటీవల కాలంలో గుర్తింపు లేని నకిలీ విద్యార్థి సంఘాలు, కుల సంఘాల మాటున కొందరు మా పాఠశాలలకు వచ్చి నూతన సంవత్సర క్యాలెండర్ యాడ్స్, మహా సభలు, వివిధ కార్యక్రమాల పేర్లుతో డబ్బులు కోస ం మా పాఠశాల యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా కొత్తగా పుట్టకొచ్చిన కొన్ని యూట్యూబ్ ఛానల్స్ వారు రిపోర్టర్ల ముసుగులో డబ్బుల కోసం తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారన్నారు. మేము వారికి డబ్బులు ఇవ్వలేని పరిస్థితుల్లో నిరాధారమైన, అవాస్తవమైన, అనవసరమైన ఆరోపణలు చేస్తూ, సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. తాము చొప్పునట్లు వినకపోతే మీ పాఠశాలలపై ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేస్తామని, ధర్నాలు, ఆందోళనలను కూడా చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇలాంటి వారు మమ్మల్ని తీవ్రమైన బెదిరింపులకు గురిచేస్తూ, మానసిక క్షోభకు గురి చేస్తున్నారన్నారు. కావున మా అందరి పట్ల దయ ఉంచి ఇలాంటి నకిలీ విద్యార్థి సంఘాల నాయకులపైన చర్యలు తీసుకొని, మాకు రక్షణ కల్పించాలని కోరారు. ఇందుకు జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 40 మందికిపైగా కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట

వాల్మీకి విగ్రహం ప్రతిష్ట దృశ్యం

జోతులను మోస్తున్న వాల్మీకులు

కూడేరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కరుట్లపల్లిగ్రామంలో శుక్రవారం స్థానిక వాల్మీకుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టనున ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. అనంతరం విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు జ్యోతులను మోసుకుని ఊరేగింపుగా వెళ్లి వాల్మీకి మహర్షికి సమర్పించారు. ఈ మహోత్సవానికి వివిధ గ్రామాల నుంచి వాల్మీకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమా న్ని నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగించారు.

వైఎస్‌జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

- వైఎస్ఆర్‌సిపి జిల్లా నాయకుడు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, డిసెంబర్ 20 ప్రభాతవార్త
నేడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని వైఎస్ఆర్‌సిపి జిల్లా నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఉదయం 8:30 గంటలకు బుక్కరాయ సముద్రం చెరువు కట్ట వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఉన్న కేక్ కటింగ్ కార్యక్రమం ఉంటుందని, అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 10:30 గంటలకు అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావున ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

ఆలూరు సాంబశివారెడ్డి

గార్లదిన్నె పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

గార్లదిన్నె డిసెంబర్ 20 ప్రభాతవార్త: గార్లదిన్నె మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ను శుక్రవారం అనంతపురం ఎస్పి జగదీశ్ ఐపీఎస్ పోలీస్ స్టేషన్‌ల వార్షిక తనిఖీ సందర్భంగా స్టేషన్ ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ లో రికార్డులను పరిశీలించి,నేరాలకు సంబంధించిన వివరాలను ఆరా తీశారు.అలాగే పెండింగ్ కేసుల ను త్వరతగ తిన పూర్తి దర్యాప్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ గౌస్ మహ్మద్ భాష మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పి జగదీష్

భూముల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ శ్రీధరమూర్తి

పామిడి, డిసెంబర్ 20 ప్రభాతవార్త
భూములకు సంబందించి అన్ని సమస్యలను పరిష్కరించా లన్న లక్ష్యంతోనే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని తహశీల్దార్ శ్రీధరమూర్తి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవర ణలో శుక్రవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామాల అభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నామని ఈనేపథ్యంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పామిడి పెన్నానది పరివాహక ప్రాంతంలో స్మశానవాటిక స్థలాన్ని పరిరక్షిస్తూ రైతుల భూముల సమస్యలను పరిష్కరించాలని టిడిపి నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవ తహశీల్దార్ శ్రీధరమూర్తిని కోరగా స్పందించిన ఆయన భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ముఖ్యఉద్దేశ్యం అన్నారు. అనంతరం రైతులు తమ భూములకు సంబందించిన సమస్యలను అర్జీల రూపంలో విన్నవించగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపడుతామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి క్రిష్ణయ్య, హౌసింగ్ ఏఈ మారుతీ, మండల సర్వేయర్, టిడిపి నాయకులు వడ్డే శివ, మహమ్మద్‌రఫీ, బొమ్మా మోహన్, కరూరు శివశంకర్, జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ, విఆర్ఓలు, సచివాలయాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీధరమూర్తి

రిటైర్డ్ హెచ్ఎంను సన్మానించిన డిఈఓ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త
గార్లదిన్నె మండలం ఇల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానో పాధ్యాయులుగా పని చేస్తూ అక్టోబర్‌లో పదవి విరమణ పొందిన కె.వేణు గోపాల్ కృష్ణ పరీక్షల విభాగానికి అందించిన సేవలను ఏసి గోవిందనాయక్ గుర్తించి ఆయనకు శుక్ర వారం పాత జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ఆయనున్న ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఏసి కూడా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షల విభాగానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రామాంజినేయులు, కవిత, రవి, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంను సన్మానిస్తున్న డిఈఓ

535 సర్వే నెంబర్ గల భూమిని పరిశీలించిన జిల్లా సర్వేయర్

కూడేరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త
మండల కేంద్రంలో 535 సర్వే నెంబర్‌లోని భూ ముల్ని శుక్రవారం జిల్లా సర్వేయర్, భూ రికార్డుల అధికారియైన రూప్లానాయక్ పరిశీలించారు. ఏపిఐఐసిస భూములను, అహుడ వెంచర్లను, 535 సర్వేనెంబర్‌లో ఆక్రమమునకు గురైన భూములను, అందులో సాగు చేసిన పంటలను పరిశీలించారు. అనంతరం బళ్లారి జాతీయ రహదారి నుంచి ఏపిఐఐసిసి భూముల లోకి రహదారికి సంబంధి ంచిన సర్వే నెంబర్లను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేయర్‌తోపాటు అనంతపురం డిఐఓఎస్ గుప్తా, కూడేరు ఇన్‌చార్జ్ తహ శీల్దార్ మహబూబ్ బాషా, విఆర్ఓ రమేష్, మ ండల సర్వేయర్ ఆయేషా సిద్దికి, కమ్యునిటీ సర్వేయర్ వసీం ఖాన్, విలేజ్ సర్వేయర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

భూముల్ని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్లు చేపట్టాలి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త
ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆగిన మున్సిపల్ నగర పాలక ఉపాధ్యాయుల ప్రమోషన్ జాబితాను విడుదల చేసి ప్రమోషన్లు నిర్వమించాలని డీఈఓ ప్రసాద్‌బాబుకు ఎస్టియు సంఘం పక్షాన మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రమణారెడ్డి, రామాంజినేయులు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మున్సిపల్, నగర పాలక సంస్థ పాఠశాలల్లో వివిధ ఖాళీలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని ఆదేశించిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ రకాల కారణాలతో ప్రమోషన్లు ఆగి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంతో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ హాణి భూషణ్, సీనియర్ నాయకులు అజయ్‌కుమార్, నగర నాయకులు, మల్లికార్జున, గంగాధర్, శ్రీనివాసరెడ్డి, ఇందదుల్ల, ఖరీము లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కూడేరులో పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి

కూడేరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు రామ లక్ష్మణ వీరి కూతురి వివాహం కూడేరు జోడి లింగాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చోళసముద్రం మురళీ, బాటా వెంకటేష్, నారాయణస్వామి, అరవకూరు పుట్టా నరేష్, గొల్ల వెంకటేష్‌యాదవ్, అక్కులప్ప, రమేష్, వారాదప్ప, చిట్టి రాజన్న తదితరులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

వివాహ వేడుక